బీఆర్ఎస్ సీనియర్ నాయకుడికి భిక్షమయ్య గౌడ్ పరామర్శ

దశరథను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్

ఆలేరు టౌన్, మార్చి 25 : పట్టణ పరిధిలోని బహదూర్‌పేటకు చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంపాల దశరథ అనారోగ్యంతో సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్ మంళవారం ఆసుపత్రిలో ఆయనను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఆయన వెం జంపాల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

వీఓఏల ముందస్తు అరెస్ట్

ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్‌లో వీఓఏలు

ఆత్మకూరు(ఎం), మార్చి 25 : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వీఓఏలు మంగళవారం చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టారు. దాంతో వీఓఏలు హైదరాబాద్ వెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారిలో నర్సింహ, శిరీష, స్వప్న, శ్యామల ఉన్నారు.

28న చలో ఢిల్లీకి తరలిరావాలి : ఏఐటీయూసీ

సమావేశంలో మాట్లాడుతున్న పల్లా దేవేందర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, మార్చి 25 : భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు పరిరక్షణ కోసం ఈ నెల 28న ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికుల సంక్షేమ బోర్డు సమస్యల నిలయంగా మారిందన్నారు. కొన్ని నెలలుగా కార్మికులకు డబ్బులు ఇవ్వడంలేదని, ఆన్‌లైన్‌లో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా సమస్యలను పరిష్కరించడంలో లేబర్ డిపార్ట్‌మెంట్ వైఫల్యం చెందిందని విమర్శించారు. ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని, కార్మికులు రోజుల తరబడి లేబర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత కార్మికులపై ఉందని అన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఢిల్లీలో నిర్వహించే మహాధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు బొలగాని సత్యనారాయణ, జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సహాయ కార్యదర్శి మల్లేశ్, నాయకులు శోభన్‌బాబు, లింగయ్య, మల్లేశ్, సంజీవ, జహంగీర్, బాలరాజు, సందయ్య, యాదగిరి పాల్గొన్నారు.

మహేశ్వర్‌రెడ్డికి ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల వినతి

బీజేపీ ఫ్లోర్ లీడర్ మహేశ్వర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు

చౌటుప్పల్, మార్చి 25 : చౌటుప్పల్, భువనగిరి ప్రాంతాల ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితులు ఉత్తర భాగం అలైన్‌మెంట్ మర్చాలని బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్‌రెడ్డికి మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఓఆర్ఆర్ నుంచి ఉత్తర భాగం అలైన్‌మెంట్ 28 కిలోమీటర్లకు బదులు 40కిలోమీటర్లు తీసుకోవాలన్నారు. 28 కిలోమీటర్లు తీసుకోవడం వల్ల చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు ముక్కలు అవుతుందని తెలిపారు. ఎలాంటి నిరసనలు లేని దక్షిణ భాగంలో కాంగ్రెస్ నాయకుల రియల్ వ్యాపారం కోసం 45 కిలోమీటర్లు తీసుకుంటున్నారని మండిపడ్డారు. 94శాతం భూ సేకరణ అయ్యిందని కేంద్రానికి తప్పుడు సమాచారం ఇచ్చి టెండర్లు పిలిచారని అన్నారు. అసెంబ్లీలో మాట్లాడి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో భూ నిర్వాసితుల ఐక్య వేదిక కన్వీనర్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు రాములు గౌడ్, వెంకటేశ్, మల్లేశం, ఉపేందర్‌రెడ్డి, దశరథ, దామోదర్‌రెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి : సీపీఎం

వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

ఆత్మకూరు(ఎం), మార్చి 25 : మండలంలోని అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం కోరారు. మండలంలోని పల్లెర్ల గ్రామంలో మంగళవారం ధాన్యం రాశులను పరిశీలించి మాట్లాడారు. ధాన్యానికి క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామని మోసం చేయడంతోపాటు పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ చేయలేదన్నారు. పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.30వేలు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శి స్వామి, రైతుసంఘం నాయకులు రాంరెడ్డి, కృష్ణారెడ్డి, యాదిరెడ్డి, నవ్య, సంధ్య పాల్గొన్నారు.

హనుమాపురంలో సమస్యలు పరిష్కరించాలి : సీపీఎం

గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 25 : మండలంలోని హనుమాపురం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. హనుమాపురం నుంచి అనంతారం, తాజ్‌పూర్ రోడ్డు వరకు, కురుమగూడెం నుంచి మన్నెవారిపంపు వరకు, హనుమాపురం పాల కేంద్రం నుంచి బస్వాపూర్ వరకు, హనుమాపురం ఎస్సీ కాలనీ నుంచి సోమనాథ్ చెరువు వరకు బీటీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో సీసీ రోడ్లు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, దోమల మందు కొట్టాలని అన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం, అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం శాఖ కార్యదర్శి ఎల్లయ్య, నాయకులు శ్రీను, మల్లేశ్, నాగరాజు, మధు, సత్తయ్య, పాండు, ఎల్లయ్య, అంజయ్య పాల్గొన్నారు.

సబ్సిడీ వ్యవసాయ పరికరాల కోసం దరఖాస్తులు

వలిగొండ, మార్చి 25 : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ స్కీమ్ ద్వారా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నారని మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైనవారు ఈ నెల 29లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మండలానికి బ్యాటరీ స్ప్రేయర్లు-7, పవర్ స్ప్రేయర్లు-5, రోటవేటర్-2, విత్తనాలు, ఎరువులు వేసే యంత్రం-1, డిస్క్ హరో కల్టివేటర్-2, పవర్ వీడర్-1, పవర్‌టిల్లర్-1, బ్రష్ కట్టర్-1 పరికరాలు వచ్చాయని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే మహిళా రైతులు దరఖాస్తు ఫారంతోపాటు ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకం, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, ట్రాక్టర్ సంబంధిత పరికరాల కోసం ట్రాక్టర్ ఆర్‌సీని జత చేసి వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కలెక్టర్ హనుమంతురావు

మోత్కూరులో మండల అధికారులతో సమీక్ష చేస్తున్న కలెక్టర్ హనుమంతరావు.

అడ్డగూడూరు, మార్చి 25 : ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హనుమంతురావు అన్నారు. తాసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ధరణిలో తప్పుడు రిపోర్టులు పంపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునేవారు ఇంటి సామగ్రి కోసం వేర్వేరు షాపులకు వెళ్తే రేట్లు ఎక్కువ తీసుకుంటారని, ఒక షాపు ఎంచుకొని రేట్లు తక్కువ ఉండేలా చూడాలని తాసీల్దార్, ఎంపీడీఓలకు సూచించారు. ఎల్ఆర్ఎస్‌ను వేగవంతం చేయాలన్నారు. తాసీల్దార్ భవన నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో పనులకు శంకుస్థాపన చేస్తామని తెలిపారు. ఆయన వెంట ఎంపీడీఓ శంకరయ్య, డీటీ సత్యనారాయణ, ఆర్ఐ, సర్వేయర్ ఉన్నారు.

ధరణిలో తప్పుడు రిపోర్టు పంపిస్తే చర్యలు

మోత్కూరు : ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హనుమంతరావు హెచ్చరించారు. తాసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన.. తాసీల్దార్, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మీ సేవ దరఖాస్తులను, సర్వే కోసం వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలన్నారు. పాటిమట్లలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో పారదర్శకత పాటించి నాణ్యతతో పనులు చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసి మందులు, వ్యాక్సిన్‌లను పరిశీలించారు. ప్రైవేట్‌లో కాన్పులు చేసుకున్న వారితో ఫోన్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో తాసీల్దార్ రాంప్రసాద్, వైద్యాధికారులు హేమంత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

లబ్ధిదారులు త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలి

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తిమ్మాపురంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా చేపట్టాలని కలెక్టర్ లబ్ధిదారులకు సూచించారు. తాసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆయా శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతోపాటు సీసీ రోడ్ల నిర్మాణానికి ఇబ్బందులు లేకుండా ఇసుక అనుమతులు ఇవ్వాలని తాసీల్దార్‌కు సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి సక్రమంగా విధులు నిర్వహించాలన్నారు. అవినీతికి పాల్పడే అధికారులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఆయన వెంట తాసీల్దార్ లావణ్య, డిప్యూటీ తాసీల్దార్ సఫియొద్దీన్, ఎంపీఓ పద్మావతి, ఆర్ఐ మల్లికార్జున్‌రావు, ఏఎస్ఐ సైదులు, సూపరింటెండెంట్ లోకేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

గుట్టలో వ్యాపారం చేయాలంటే బీఐ ట్యాక్స్ కట్టాల్సిందేనా..!

- నియోజకవర్గంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అనుచరుల నయా దందా
- బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట, మార్చి 25 : ఏదైనా వ్యాపారం చేయాలంటే కేంద్రానికి కట్టే జీఎస్టీతోపాటు ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్య (బీఐ) ట్యాక్స్ చెల్లించాల్సిందేనా? అని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య అన్నారు. అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే భూ దందాలకు తెరతీస్తే.. ఆయన అనుచరులు, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్లు ముక్యర్ల మల్లేశ్ యాదవ్, గుండ్లపల్లి భరత్ గౌడ్ ట్యాక్స్ వసూళ్లు చేస్తూ నయా దందాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి పట్టణంలో పెట్రోల్ బంకు ఏర్పాటు చేస్తే ముక్యర్ల మల్లేశ్‌యాదవ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్ రూ.5లక్షలు డిమాండ్ చేసిన ఫోన్ రికార్డు బయటపడిందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇలా వసూళ్లకు పాల్పడుతూ వ్యాపారాలు నడుపుకొనే వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. ప్రజాపాలన, మార్పు అంటే ఇదేనా.. వ్యాపారులు, సామాన్య రైతులపై పడి దోచుకుతిన డమేనా? అని ప్రశ్నించారు. ట్యాక్స్ చెల్లించకుంటే ఎలా నడుపుతారో చూస్తామంటూ హోటళ్ల యజమానులను బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. యాదగిరిగుట్ట, జంగంపల్లి, ఆలేరు మండలంలోని కొలనుపాక, రాజాపేట మండలంలోని రఘునాథపురంలో సామాన్య రైతుల భూములను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. భూ సమస్యలుంటే తమ వద్దకు రావాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య బాహాటంగానే చెప్తున్నారని మండిపడ్డారు. పట్టణ ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్లను కబ్జా చేసి ఒక్కొక్కరి వద్ద రూ.50వేల నుంచి లక్ష వరకు వసూలు చేసి అక్రమంగా షెడ్లు ఏర్పాటు చేశారని తెలిపారు. పోలీస్ స్టేషన్లను సెటిల్‌మెంట్లకు అడ్డాగా మార్చారన్నారు. భార్యాభర్తల పంచాయతీల్లో తలదూర్చి రూ.1.50 లక్షలు వసూలు చేసిన విషయం సాక్ష్యాధారాలతో బయటపెడుతామని చెప్పారు. సామాన్య ప్రజల నుంచి రూ.5కోట్లు వసూలు చేసి ఉడాయించిన రాజాస్థాన్‌కు చెందిన మార్వాడి వ్యాపారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నదని ప్రజలు చర్చించుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీల ఏర్పాటుకు సదరు వ్యాపారి డబ్బులిచ్చిందివాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే చేస్తున్న అన్యాయాలను ఊరురా తిరిగి ప్రచారం చేసి దోషిగా నిలబెట్టేవరకు ఊరుకోబోమన్నారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, నాయకులు సయ్యద్ బాబా, గడ్డం చంద్రం, పేరబోయిన సత్యనారాయణ, నర్సింహారెడ్డి, రాజేశ్ యాదవ్, రాజు, చిరంజీవి, వెంకటేశ్, శ్రీశైలం పాల్గొన్నారు.

కోర్టు ఎదుట న్యాయవాదుల ధర్నా

చౌటుప్పల్ కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

రామన్నపేటలో విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

చౌటుప్పల్, మార్చి 25 : రంగారెడ్డి జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది ఇజ్రాయిల్ హత్యకు నిరసనగా చౌటుప్పల్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు మంగళవారం కోర్టు విధులను బహిష్కరించారు. చౌటుప్పల్ కోర్టు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు, హత్యలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకురావాలన్నారు. న్యాయవాది ఇజ్రాయిల్ మృతికి కారణమైన దస్తగిరిని వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్ గౌడ్, సభ్యులు రాపోలు వేణు, తాడూరి పరమేశ్, జెల్ల రమేశ్, జక్కిర్తి శేఖర్, అల్లి స్వాతి, ముత్యాల సత్తిరెడ్డి, తడక మోహన్, ఎస్ఆర్ భిక్షపతి, బాల్యం వెంకటచలపతి, రాధాకృష్ణ, వాకిటి నరసింహారెడ్డి, చామట్ల జంగయ్య, పాల పరమేశ్, గంగాదేవి రవీందర్ పాల్గొన్నారు.

రామన్నపేటలో విధుల బహిష్కరణ

రామన్నపేట : హత్యకు గురైన న్యాయవాది ఇజ్రాయిల్, గుండెపోటుతో మృతిచెందిన గడ్డం యాదగిరికి సంతాప సూచకంగా మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఏ మజీద్ మాట్లాడుతూ హత్యలు, దాడులతో సమస్యలు పరిష్కారం కావని, చట్టాల ద్వారా పరిష్కరించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాదగిరి స్వామి, యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, జింకల ప్రభాకర్, ఉయ్యాల హన్మంతు, డేవిడ్, జగతయ్య, మొగలయ్య, మామిడి వెంకట్‌రెడ్డి, యాదాసు యాదయ్య, బాలరాజు, స్వామి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నాగేశ్వర్‌రావు (ఫైల్)

చౌటుప్పల్ రూరల్, మార్చి 25 : మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక హోటల్‌లో పని చేస్తున్న గోరిపర్తి నాగేశ్వర్‌రావు (52) రోజు మాదిరిగా హోటల్ పని ముగించుకుని ఇంటికి వెళ్తున్న క్రమంలో 65వ జాతీయ రహదారి దాటుతుండగా విజయవాడ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొట్టింది. దాంతో తీవ్ర గాయాలైన నాగేశ్వర్‌రావు అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి కుమారుడు కృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

యువకుడు అదృశ్యం

హరిబాబు (ఫైల్)

రాజాపేట, మార్చి 25 : తండ్రి మందలించాడని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా యువకుడు అదృశ్యమైన సంఘటన మండలంలోని మల్లెగూడెంలో మంగళవారం జరిగింది. గ్రామానికి చెందిన యువకుడు రెడ్డబోయిన హరిబాబు అలియాస్ అభిని తండ్రి మందలించడంతో ఈ నెల 21న ఇంట్లో చెప్పకుండా వెళ్లిపోయాడు. మూడు రోజుల నుంచి బంధువుల ఇండ్లల్లో, ఇతర చోట్ల వెతికినా ఆచూకీ తెలియలేదు. దాంతో తండ్రి మల్లయ్య స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్‌కుమార్ తెలిపారు.

27న వాయిళ్లపల్లి సంత వేలం

సంస్థాన్ నారాయణపురం, మార్చి 25 : మండలంలోని వాయిళ్లపల్లి గ్రామంలో ప్రతి శనివారం నిర్వహించే సంత వేలం పాటను ఎంపీఓ నరసింహారావు, ప్రత్యేక అధికారి శ్రీనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 27న నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేశం మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు రూ.10వేల డిపాజిట్ చెల్లించి రసీదు తీసుకోవాలని సూచించారు. డిపాజిట్ చెల్లించిన వారు మాత్రమే వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు.

కూరెళ్ల గ్రంథాలయానికి రూ.లక్ష విరాళం

అమరేందర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య

భువనగిరి కలెక్టరేట్, మార్చి 25 : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య నెలకొల్పిన గ్రంథాలయానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జడల అమరేందర్‌గౌడ్ లక్షా 16రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆచార్య కూరెళ్ల గ్రంథాలయంలో హైకోర్టు జడ్జి కూనూరు లక్ష్మణ్, కూరెళ్ల విఠలాచార్య మంగళవారం అమరేందర్‌గౌడ్‌ను సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయానికి ఆర్థిక సహకారం అందజేయడం గొప్ప విషయమన్నారు. పది మందికి ఉపయోగపడే మంచి పుస్తకాలను సమకూర్చేందుకు ఆర్థిక సాయం చేసిన దాతలు ఎంతో గొప్పవారని కొనియాడారు. సొంత ఇంటిని పుస్తకాలయంగా మలిచిన విఠలాచార్యను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజలకు, సమాజానికి అవసరమైన పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొలుపుల అమరేందర్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జూడో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

జాతీయ స్థాయి జూడో పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

బీబీనగర్, మార్చి 25 : హైదరాబాద్‌లోని ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈ నెల 24న నిర్వహించిన రాష్ట్రస్థాయి జూడో ట్రయల్స్‌లో బీబీనగర్ మండలానికి చెందిన పంజాల తేజస్విని, కె.ఆకాంక్ష, అవినీశ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు జూడో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సోహెల్ మంగళవారం తెలిపారు. రాష్ట్రస్థాయి ట్రయల్స్‌లో తేజస్విని స్వర్ణ పథకం, ఆకాంక్ష రజత, అవినీశ్ కాంస్య పథకాలు సాధించారని చెప్పారు. వారు ఈ నెల 28న డెహ్రడూన్‌లో జరుగనున్న జాతీయ స్థాయి జూడో పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను జూడో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.కైలాస్ యాదవ్, కార్యదర్శి ఎంఏ.అజీజ్, జిల్లా అధ్యక్షుడు రాకేశ్ అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

బొమ్మలరామారం : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి ర్యాకల శ్రీశైలం అన్నారు. మండలంలోని మర్యాల గ్రామంలో మంచినీటి సమస్య తీర్యాలని, కోతులు, కుక్కల బెడదను నివారించాలని మంగళవారం పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట గ్రామస్తులు సత్యనారాయణ, సంపత్, భూపాల్‌రెడ్డి, లలిత, వెంకటేశ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బంది లేకుండా చర్యలు

- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

కక్కిరేణి గ్రామంలో ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

రామన్నపేట, మార్చి 25 : ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మండలంలోని కక్కిరేణి, దుబ్బాక గ్రామాల్లో ఏర్పాటు చేయనున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సీజన్‌లో వరి సాగు వివరాలు, ప్రస్తుత దిగుబడి అంచనా గురించి రైతులు, నిర్వాహకులతో మాట్లాడి అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో 372 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కేంద్రాల నిర్వాహకులకు ఇప్పటికే శిక్షణ ఇచ్చామన్నారు. వచ్చే నెలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తాసీల్దార్ లాల్‌బహదూర్‌శాస్త్రి, ఎంపీడీఓ యాకూబ్‌నాయక్, ఏఓ ఎజాజ్ అలీఖాన్, ఏఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహిళా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు


కొలనుపాకలో దరఖాస్తులు స్వీకరిస్తున్న డీఏఓ గోపాల్

ఆలేరు రూరల్, మార్చి 25 : మహిళా రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందజేస్తున్నట్లు డీఏఓ బి.గోపాల్ తెలిపారు. మండలంలోని కొలనుపాక రైతువేదికలో మంగళవారం మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ పేరుపై భూమి ఉండి పాస్‌బుక్కు, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సీ, రెండు పాస్‌పోర్టు సైజ్ ఫొటోలు జతపర్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏఓ సుదగాని శ్రీనివాస్, ఏఈఓలు శివకుమార్, షాకీరా పాల్గొన్నారు.

రఘునాథపురంలో డీపీఓ విచారణ

రఘునాథపురంలో రికార్డులను పరిశీలిస్తున్న డీపీఓ సునంద

రాజాపేట, మార్చి 25 : బృహత్ పల్లె ప్రకృతి వనంలో ఉపాధి హామీ పథకంలో